**03–08–2020**

**అమరావతి**

# ఇ– రక్షాబంధన్‌ను ప్రారంభించిన సీఎం

**అమరావతి : మహిళలపై సైబర్‌నేరాల నిరోధానికి చర్యలు**

**మహిళల రక్షణకోసం ఇ– రక్షా బంధన్ కార్యక్రమం**

## రాఖీ పండుగ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఇ– రక్షాబంధన్‌ను ప్రారంభించిన సీఎం శ్రీ వైయస్.జగన్

**సీఎం శ్రీ వైయస్. జగన్ ఏమన్నారంటే..:**

**రాఖీ పండుగ సందర్భంగా రెండు కార్యక్రమాలు మొదలుపెట్టాం :**

**పొద్దున్న వైయస్సార్ చేయూత, ఆసరా కార్యక్రమాలకు సంబంధించి హిందుస్థాన్ యూనిలీవర్, ప్రొక్టర్ అండ్ గాంబల్, ఐటీసీలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాం :**

**ఇంతకు ముందు అమూల్‌తో ఒప్పదం చేసుకున్నాం :**

**అర్హత పొందిన మహిళకు నాలుగేళ్లపాటు సహాయం అందుతుంది :**

ఈ పెద్ద పెద్ద కంపెనీల భాగస్వామ్యంతో వారికి స్థిరమైన ఆదాయం లభించేలా కార్యక్రమాలు చేపడుతున్నాం:

ఏడాదికి దాదాపు రూ.11వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం :

రాఖీ పండుగ రోజున మరొక కార్యక్రమం చేపడుతున్నాం:

( 4s4u.appolice.gov.in )అనే పోర్టల్‌ను ప్రారంభిస్తున్నాం:

రాబోయే నెలరోజులపాటు ఈవెబ్ ఛానల్లో రకరకాల నిపుణులతో అవగాహన కల్పిస్తారు:

కోవిడ్ సమయంలో ఇంట్లో ఉండే అవకాశం వచ్చింది కాబట్టి.. మనకు చూసి అవగాహన పెంచుకునే అవకాశం కలుగుతుంది:

ఇవాళ ప్రతి ఒక్కరి చేతిలోనూ స్మార్ట్ ఫోన్ ఉంది :

ఫోన్ల వల్ల మంచి ఏంటి?చెడు ఏంటి? నష్టాలు ఏంటి? ఏదైనాజరిగినప్పుడు ఎలా ఎదుర్కోవాలన్న దానిపై అవగాహన కలిగిస్తారు:

హెరాస్‌మెంట్‌ను ఎలా ఎదుర్కోవాలన్నదానిపై అవగాహన కలిగిస్తారు:

సైబర్ నేరాలు, వైట్‌కాలర్ నేరాలు.. తదితర అంశాలపై అవగాహన కలిగిస్తారు:

ఏయే యాప్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, ఏ యాప్‌ల వల్ల ఇబ్బందులు వస్తాయన్నదానిపై అవగాహన కలిగిస్తారు:

నేరం జరిగినప్పుడు ఎక్కడ? ఎలా? ఫిర్యాదు చేయాలన్నదానిపై తెలియని పరిస్థితి:

దీనిపై కూడా అవగాహన కలిగిస్తారు :

దిశ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవడం, దిశ కాల్ సెంటర్‌కు చేయడం, సైబర్‌మిత్ర వాట్సాప్ నంబర్ల ద్వారా సహాయం పొంద వచ్చు :

ఇవికాక దిశ పోలీస్ స్టేషన్లు కూడా ఉన్నాయి :

ఎక్కడైనా ఫిర్యాదు చేయవచ్చు, వెంటనే చర్య తీసుకుంటారు:

ఈ కార్యక్రమం వల్ల సైబర్ క్రైం అరికట్టడానికి ఇంకో అడుగు ముందుకు పడుతుంది:

మహిళల భద్రత కోసం దిశ చట్టం, దిశ యాప్‌లను తీసుకు వచ్చాం:

దిశ చట్టంకోసం రాష్ట్రప్రభుత్వ పరంగా చేయాల్సినవి చేశాం:

రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురుచూస్తున్నాం :

ఇప్పటివరకూ 18 దిశ పోలీస్‌స్టేషన్లు, స్పెషల్‌పబ్లిక్‌ప్రాసిక్యూటర్లను కూడా పెట్టాం:

ఈలోపల ఈ తరహా కేసుల్లో దిశ చట్టం ప్రకారం నిర్దేశిత సమయంలో విచారణ, దర్యాప్తులను పూర్తిచేస్తున్నాం:

రాష్ట్ర చరిత్రలో మహిళలకు ఇంత ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం లేదు :

అధికారంలోకి రాగానే 50శాతం రిజర్వేషన్లు మహిళలకు ఇచ్చాం :

నామినేటెడ్ పదవులు, ప్రభుత్వ కాంట్రాక్టులు, సర్వీసుల్లో వారికి యాభైశాతం రిజర్వేషన్లు ఇచ్చాం:

అమ్మ ఒడి , వసతి దీవెన, ఆసరా, చేయూత, 30 లక్షల ఇళ్లపట్టాలు కూడా మహిళలకే ఇస్తున్నాం:

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున వారిపేరుమీ రిజిస్ట్రేషన్ చేయిస్తున్నాం:

మహిళా పక్షపాత ప్రభుత్వం ఇది :

మద్యాన్నికూడా నియంత్రించాం :

**34 లక్షల కేసుల లిక్కర్ అధికారంలోకి వచ్చే నాటికి అమ్మితే ఇప్పుడు 10—11 లక్షల కేసులకు పరిమితం చేశాం:**

**బెల్టుషాపులను పూర్తిగా రద్దు చేశాం:**

**4,300 పర్మిట్ రూమ్స్ ఉండేవి:**

**అవి ఉన్నదారిగుండా మహిళలు నడవడానికి ఇబ్బంది పడేవారు:**

**వాటిని పూర్తిగారద్దు చేశాం:**

**33శాతం మద్యం దుకాణాలను తగ్గించాం :**

**మద్యం అమ్మే వేళలను కూడా తగ్గించాం:**

**ఈరోజు ప్రారంభించిన 4ఎస్—4యూ పోర్టల్ ద్వారా కూడా వారికి మంచి జరుగుతుంది:**

**మరో చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణిస్తున్నాం:**

**హోంమంత్రి పదవికూడా మహిళకు ఇచ్చాం:**

**ప్రతి గ్రామంలో మహిళా పోలీసులను పెట్టాం:**

**కార్యక్రమంలో హోం మంత్రి సుచరిత, డీజీపీ గౌతం సవాంగ్, సీఐడీ అడిషనల్ డీజీ సునీల్ కుమార్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ, ఎమ్మెల్యే విడదల రజని, రాష్ట్ర మాల కార్పొరేషన్ ఛైర్మన్ పెదపాటి అమ్మాజీ పాల్గొన్నారు.**